ప్రజాశక్తి
ఆదివారం 29 జూన్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

ప్రజాశక్తి -నెల్లూరు : జూలై 15 నాటికి అన్ని డివిజన్లలలోని మండలాలలో రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి కావాలని జెసి కార్తీక్ సంబంధిత మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం నెల్లూరు, ఆత్మకూరు డివిజన్ ల రెవెన్యూ అధికారులతో రెవెన్యూ ప్రాధాన్యత అంశాలపై మండలాల వారీగా సమీక్ష సమావేశాన్ని స్థానిక కలెక్టర్ కార్యాల యంలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదులు కార్యక్రమంలో భాగంగా వచ్చే దరఖాస్తులను సకాలంలో పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఎన్నిక కాబడిన కొన్ని మండలాలలో భూముల రీ – సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్ , నెల్లూరు, ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు నాగఅనూష, పావని మరియు ల్యాండ్ రికార్డ్స్ అధికారి నాగ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వక్ఫ్ ఆస్తుల నుంచి ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్

ప్రజాశక్తి -నెల్లూరు

వక్ఫ్ ఆస్తులను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో ఆయా ఆస్తుల నుంచి ఆదాయాన్ని ఆర్జించటం అంతే ముఖ్యమని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర వక్ఫ్ బోర్డు సమావేశం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించారు. తొలిసారిగా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించాలనే నిర్ణయంలో భాగంగా మొదటిసారిగా నెల్లూరులో నిర్వహించారు. బోర్డ్ సభ్యులు, శాసన మండలి సభ్యులు రూహుల్లా, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్, ఖాజా, అక్రం, ముకర్రం, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, బేపారీ జాకీర్ అహమద్, దావూద్ బాషా బఖావి పాల్గొన్నారు. సమావేశ వివరాలను బోర్డు ఛైర్మన్ మీడియాకు వివరించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుంటూనే, వాటి ద్వారా ఆదాయం పొందేందుకు మార్గాలు అన్వేషిస్తున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో రెంట్ రివ్యూ కమిటీని ఏర్పాటుచేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బోర్డు ప్రత్యక్ష నిర్వహణలో ఉన్న 1300 షాపుల అద్దెలను పరిశీలిస్తామన్నారు. ఇరువైపులా ఎవరికి ఇబ్బంది లేకుండా ఉభయకుశలోపరిగా ఆయా షాపుల వారితో మాట్లాడి ఆదాయాన్ని పెంచేందుకు, తద్వారా పేద ముస్లింల సంక్షేమానికి కషి చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు ద్వారా అభివద్ధి పనులు చేయకపోవడమే కాకుండా కేంద్రం మంజూరు చేసిన 386 కోట్ల నిధులకు యుటిలైజేషన్ సర్టిఫికేట్ పంపకపోవడంతో కేంద్రం కొత్తగా నిధులు మంజూరు చేయలేద న్నారు. మైనారిటీల అభివద్ధికి అడ్డంకిగా మారిన ఈ విషయంలో ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వక్ఫ్ భూములను అమ్మినటువంటి ముతవల్లీలు (ధర్మకర్తలు) పై విచారించి క్రిమినల్ కేసులు పెడతామన్నారు. వక్ఫ్ బోర్డు డైరెక్టర్, శాసన సభ్యులు నసీర్ మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడమే కాకుండా ఆస్తులను నుంచి ఆదాయాన్ని ఆర్జిం చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహమ్మద్ ఆలీ, అధికారులు అబ్దుల్ ఖాదిర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్

ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దు : సిపిఎం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై మోపుతున్న భారాన్ని ఆపాలంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం సిపిఎం కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు.తొలుత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. స్మార్ట్ మీటర్లు ఎక్కడైనా అమర్చితే పగలగొట్టడంటూ నారా లోకేష్ అన్నారు. అటువంటి నారా లోకేష్ కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ప్రభుత్వ సంస్థలకు, వ్యాపారస్తులకు స్మార్ట్ మీటర్లు అమర్చినప్పుడు ఆయన నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో వినియోగదారులపై పగలు ఒక రేటు, రాత్రులు ఒక రేటు అధిక బిల్లులు పడేవిధంగా మీటర్లలోనే అమర్చారని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ స్మార్ట్ మీటర్లు వద్దు అంటూ, కరెంటు బిల్లులు తగ్గించాలంటూ త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికీ తిరిగి ప్రచారం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమ రాజు, పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, మండల కార్యదర్శి, గండవరపు శ్రీనివాసులు, సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున, సిపిఎం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు



వార్డు కార్యదర్శుల రేషనలైజేషన్

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వార్డు సచివాలయ కార్యదర్శుల రేషనలైజేషన్ ప్రక్రియ కమిషనర్ నందన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాకు సంబంధించి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సచివాలయ కార్యదర్శులకు బదిలీలకు అనుమతిస్తూ ప్రభుత్వం ఇటీవల జిఒ జారీ చేసింది. కార్యదర్శులు ఉద్యోగంలో చేరిన తేదీ, ర్యాంకు ఆధారంగా స్థాన చలనం కలిగించేందుకు ప్రభుత్వం అనుమతించిందని కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో కార్పొరేషన్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. మెరిట్ ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

నిలిచిన తాగునీటి సరఫరా

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరులో తాగునీటి సరఫరా నిలిచిపోయింది. గుడ్లూరు రాళ్లపాడు భారీ మంచినీటి పథకం పైపులైను పగిలిపోవడంతో నీటి సరఫరా అంతరాయం ఏర్పడినట్లు నిర్వాకులు తెలిపారు. మండలంలోని ద్వారకానుపాడు దగ్గర ప్రధాన పైపు పైపు లైను లో లీకేజీ ఏర్పడటంతో అది పగిలి నీరు వృథాగా పోతోంది. గమనించిన రైతులు కొందరు సమాచారం ఇవ్వడంతో నిర్వాహకులు వచ్చి పరిశీలించారు. రాళ్లపాడు రిజర్వాయర్ నుంచి గుడ్లూరు కి తాగునీరు సరఫరా చేసిన ప్రధాన పైపులైనుకి నీటి సరఫరా చేశారు. మరమ్మతులు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు

లింగసముద్రం టిడిపి అధ్యక్షులుగా గురునాథం

ప్రజాశక్తి - లింగసముద్రం

టిడిపి లింగసముద్రం మండల అధ్యక్షులుగా పూరిమిట్ల గురునాథం ఎన్నికయ్యారు. శనివారం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు,నాయకులు సమావేశం కందుకూరులోని ఎంఎల్ఎ కార్యా లయంలో జరిగింది.ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్ష పదవి కోసం నలుగురు వ్యక్తులు పోటీ పడ్డారు.అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నాక టిడిపి మండల అధ్యక్షు లుగా గురునాథంను పార్టీ పరిశీలకులు ప్రకటించారు. మండల కేంద్రమైన లింగసముద్రంలో టిడిపి నాయకులుగా పనిచేస్తున్న గురునాథం మొదటి నుండి టిడిపి కార్యకర్తగా ఉన్నారు. గతంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆయన సతీమణి పూరిమిట్ల ప్రభావతి లింగసముద్రం మండలం జడ్పిటిసి పనిచేశారు.ఈ సందర్భంగా గురునాథం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, మండల నాయకులకు కతజ్ఞతలు చెప్పారు. మండలంలోపార్టీ అభవృద్ధికి కృషి చేస్తానన్నారు.



ఎంఎల్ఎ ఇంటూరిని సన్మానిస్తున్న గురునాథం దంపతులు

దర్గాను సందర్శించిన జనసేన నేతలు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

ప్రతిష్టాత్మకంగా జరగనున్న రొట్టెల పండగ సందర్బంగా బారాషాహీద్ దర్గా వద్ద ఏర్పాట్లను జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి, కార్యాలయం ఇన్చార్జ్,బారా షాహిద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆజాద్ జమీర్,కమిటీ సభ్యులు యస్దాని, సుల్తాన్,షఫీ ఇతర జనసేన నాయకులు ఉన్నారు.



పంచాయతీ కార్యదర్శుల ఆందోళన

ప్రజాశక్తి -నెల్లూరు

పని భారం తగ్గించాలని, ఏ శాఖకు లేని ఐవిఆర్ఎస్ కాల్స్ పంచాంయతీ శాఖకు వద్దంటూ పంచాయతీ కార్యదర్శులు శనివారం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన నెల్లూరులో ఆందోళన నిర్వహించారు. జెడ్పి కార్యాలయం ఆవరణంలో.. కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. . చెత్త సేకరణ క్లోరినేషన్ లకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు ఆరోజు దినపత్రికలు చేత పట్టుకొని ఫోటోలు దిగాలంటూ పంచాయతీరాజ్ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించడాన్ని వారు తప్పుపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్ఓ ఉదయభాస్కరరావుకు అందజేశారు.

జడ్జి శ్రీనివాసరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ శ్రీనివాసరెడ్డిని నగర కమిషనర్ నందన్ శనివారం జిల్లా కోర్టు ఆవరణంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అందజేసి శాలువాతో సత్కరించారు.

కరేడు ఉద్యమ అణిచివేతకు

ఖాకీల ముందస్తు చర్యలు

ఉద్యమ నాయకులను అదుపులోకి తీసుకున్న వైనం

ప్రజాశక్తి-కందుకూరు : ఇండో సోల్ సోలార్ కంపెనీ కోసం భూసేకరణకు వ్యతిరేకంగా కరేడు ప్రజలు చేపట్టనున్న ఉద్యమాన్ని అణిచివేయడానికి పోలీసులు ముందస్తుగానే రంగ ప్రవేశం చేశారు. జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను ఆదివారం అడ్డుకోవాలని కరేడు రైతులు ఇప్పటికే నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఉలవపాడు మండలంలోని కరేడు జాతీయ రహదారికి సమీపంలోనే ఉంది. ఇండోసోల్ సోలార్ పరిశ్రమ ఏర్పాటు కోసం కరేడు గ్రామపంచాయతీ లోని 4855 ఎకరాల వ్యవసాయ భూమిని సేకరించేందుకు జిల్లా కలెక్టర్ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశారు. దానిని నిరసిస్తూ కరేడు ప్రజలు జాతీయ రహదారి పై ఆందోళనకు పిలుపునిచ్చారు. దాంతో రంగంలోకి దిగిన పోలీస్ అధికారులు శనివారం కరేడుకి వెళ్ళారు.అక్కడ బస్టాండ్ సెంటర్లో ప్రజలతో సమావేశం నిర్వహించడానికి ప్రయత్నించారు. అయితే ప్రజలు ఎవరు రాలేదు.కరేడు ప్రజల ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న మాజీ ఎంపిటిసి సభ్యుడు మిరియం శ్రీనివాసులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కందుకూరు పోలీస్ సర్కిల్ కార్యాలయానికి తరలించారు. అంతేకా కరేడులో 20 మందికి పైగా పోలీసులను మోహరించారు. జాతీయ రహదారిపై బైఠాయింపులకు వెళ్లడానికి ప్రజలు ఎవరిని తరలించడానికి వీల్లేదని కరేడుకు చెందిన ఆటోల డ్రైవర్లకు పోలీసులు ఇప్పటికే హుకుం జారీ చేశారు. ప్రజల ఉద్యమాన్ని భగ్నం చేయడానికి పోలీస్ అధికారులు శుక్రవారం నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. కందుకూరు సిఐ కె వెంకటేశ్వరరావు పిలిపించి ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేయడానికి వీలులేదని హెచ్చరించారు. జాతీయ రహదారిపై ఆందోళనకు దిగితే కేసులు నమోదు చేస్తామని బెదిరించారు. మరోవైపు ప్రజల ఉద్యమంలో భాగం పంచుకోవడానికి ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న కరేడుకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రాత్రి గ్రామానికి చేరుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఒకరు హైదరాబాదులో మరొకరు నెల్లూరులో నివసిస్తున్నారు. వారు స్వగ్రామానికి చేరుకున్నారు.



కరేడులో భూసేకరణకి వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలుసుతున్న ప్రజలు

పార్టీ కోసం కష్టపడేవారికి పదవులు : ఇంటూరి

కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడుగా మళ్లీ 'దామా'- లింగసముద్రం మండల అధ్యక్షులుగా పూరిమెట్ల గురునాథం

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి కోసం కష్టపడ్డ వారికి పదవులు వరిస్తాయని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా పట్టిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సంస్థాగత కమిటీల ఏర్పాటు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి పరిశీలకులుగా కుసుమ కుమారి, మోపాడు రిజర్వాయర్ ఛైర్మన్ కొండయ్య హాజరయ్యారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కోసం, త గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని అన్నారు. పార్టీలో క్రియాశీలకంగా బాధ్యతలు పోషిస్తూ ప్రతిపక్షంలో ఆటుపోట్లు ఎదుర్కొన్న వారికి పదవులు వాటంతట అవే వస్తాయని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడ్డ అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తామనిన్నారు. పార్టీ నాయకులకు కార్యకర్తలు అందరూ కలిసి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. .లింగసముద్రం మండల అధ్యక్షుడుగా సామాజిక సమీకరణ లో భాగంగా ఎస్సీ వర్గానికి చెందిన నాయకులు వారికి అవకాశం ఇస్తున్నట్లు ఎంఎల్ఎ తెలిపారు. .లింగసముద్రం మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా కొంతమంది పోటీపడగా పూరిమెట్ల గురునాథం ను మండల పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్ణయంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. కందుకూరు పట్టణ పార్టీ నుంచి గత అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావును తిరిగి కొనసాగించాలని పట్టణ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమోదించారు.కందుకూరు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలుగా కల్లూరి శైలజాను, పట్టణ మహిళా అధ్యక్షురాలుగా ముచ్చు లక్ష్మీ రాజ్యం ను నియోజకవర్గ మహిళ పార్టీ నేతలు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పూరిమెట్ల గురునాథం, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరు శైలజ, పట్టణ మహిళ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం ను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, కమిటీల ఎన్నిక పరిశీలకులకు శుభాకాంక్షలు తెలిపారు



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి -నెల్లూరు

అర్బన్ అంగన్‌వాడీ ప్రాజెక్ట్ రూరల్ పరిధిలోని గాంధీ నగర్ సెక్టార్ 28 సెంటర్ ల సమావేశం శనివారం జరిగింది. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం 13 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. వెంగళరావు నగర్ సెక్టార్ కమిటీ 15 మందితో ఏర్పాటు. కొండాయపాలెం సెక్టార్ 15 మందితో ఏర్పాటు చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

కె వి.కుమారి –అధ్యక్షురాలు గా ఏం. భగవతి – కార్యదర్శి రాణి .సునీత. స్వర్ణలత . ఎస్ నిర్మల.ఎన్నికైనారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ , షాహినా బేగం పాల్గొన్నారు. **సమతానగర్‌లో..**బుజబుజ నెల్లూరు 25 డివిజన్ సమతనగర్‌లో మహిళా సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే శంషాద్ మాట్లాడుతూ బుజబుజ నెల్లూరులో సుమారు 250 పొదుపు గ్రూపులు ఉన్నాయన్నారు. మహిళాలుకి అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మహిళలపై హింస పెరిగిపోతుందన్నారు.ఈ సమస్యలన్నింటిపై ఉద్యమించ్చుఆలని కమిటీ నిర్ణయించింది. అనంతరం నూతనకమిటీ 13 మందితో చేశారు. అధ్యక్ష కార్యద ర్శులుగా సాత్విక కార్యదర్శిగా జబీనా ఎన్నికయ్యారుకమిటీ సభ్యులుగా ఎస్.కె రేష్మ. కె అనిత. లీల ఎన్నికయ్యారు. స్థానిక శాఖ కార్యదర్శి కే కష్ణమూర్తి. ఎస్కె షబ్బీర్ పాల్గొన్నారు





లే అవుట్‌లో పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ అనుమతుల మేరకే లే ఔట్లు వేయాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. 17 వ డివిజన్ గుండ్లపాలెం ప్రాంతంలోని లేఅవుట్ ను కమిషనర్ శనివారం సందర్శించారు. లేఔట్ లో పనులను తనిఖీ చేసి, అనుమతుల పత్రాలను కమిషనర్ పరిశీలించారు. అనుమతుల మేరకే నిర్మాణాలు ఉండేలా పర్యవేక్షించాలని వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

9న సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి గుడ్లూరు అంగన్‌వాడీ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ గుడ్లూరు 1 సెక్టర్ మహాసభ, శనివారం నాడు గుడ్లూరులో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. అనంతరం 11 మందితో సెక్టార్ కమిటీ ఏర్పడింది. కమిటీ అధ్యక్షులుగా ఎన్ నిర్మల, కార్యదర్శిగా పి మాంచాలి, కోశాధికారిగా వి శ్రీదేవి, ఉపాధ్యక్షులుగా ఏ సుధారాణి, సహాయ కార్యదర్శిగా డి రమాదేవి, కమిటీ సభ్యులుగా సిహెచ్ వీరనారాయణమ్మ, ఈ అన్నపూర్ణ, కే రమాదేవి భూలక్ష్మి టి విజయలక్ష్మి ఎన్నికైనారు. సిఐటియు మండల అధ్యక్షుడు కార్యదర్శులు, ఎస్.కె పద్మజ, కొట్టే వెంకయ్య, పి మరియా, శారద, ధనలక్ష్మి, పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

గిట్టుబాటు ధర కోసం

రోడ్డెక్కిన పొగాకు రైతులు

-మద్దతు తెలిపిన సిపిఎం, రైతు సంఘం

వేలం ప్రక్రియను అడ్డుకున్న వైనం

ప్రజాశక్తి-కందుకూరు : లో గ్రేడ్ పొగాకు గిట్టుబాటు ధర కావాలని కోరుతూ కందుకూరు 27వ వేలం కేంద్ర వద్ద కొండ సముద్రం, మాలకొండ రాయుని పాలెం పొగాకు రైతులు వేలంకేంద్రం ఎదురు రాస్తారోకో చేశారు. శనివారం క్లస్టర్ లో 180 బెళ్ళు పెడితే , 100 బెళ్ళు నోబిట్ చేశారు. కొనుగోలు చేపినవి కూడా అతి తక్కువ ధర పలికింది. దీనికి నిరసనగా వేలంకేంద్రం మూసివేసి రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఎదురుగా కొద్దిసేపు రాస్తారోకో చేశారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు జి వెంకటేశ్వర్లు, ఎస్ఎ గౌస్, జి వి బి కుమార్, డి ఎం రాయుడు వేలం కేంద్రం వద్దకు వెళ్లి రైతులకు మద్దతుగా నిలిచారు. సందర్భంగా రైతులను ఉద్దేశించి జి వెంకటేశ్వర్లు, ఎస్ఎ గౌస్ మాట్లాడుతూ కొనుగోళ్ల ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం కషిచేసి పొగాకు వ్యాపారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. అలా ఇవ్వకుండా పొగాకు వ్యాపారుల ఇష్టానుసారం కొనుగోలు చేస్తూ ఉంటే ప్రభుత్వం జోక్యం చేసుకోకపోవడం సరైనది కాదన్నారు. జస్టిస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతు పండించిన పంటకు పెట్టుబడి ఖర్చులు మరి అదనంగా 50 శాతం ఇవ్వాలని చెబుతా ఉంటే, ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని వాళ్ల ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ సంవత్సరం ఎకరా ఖర్చు రూ 180000అయితే కనీసం రూ 1,20,000 కూడా రాని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రంగంలోకి దిగి రైతు పండించిన పంట మొత్తం కొనుగోలు చేసి గిట్టుబాటు ధరలు కల్పించి ఆదుకోవాలని నాయకుల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధరలు వచ్చేంతవరకు ఎన్ని రోజులైనా పోరాటం చేస్తామని రైతులు ప్రతిజ్ఞ చేశారు. కొండ సముద్రం మాలకొండరాయుడుపాలెం గ్రామాల రైతులు మేకన బోయిన నరసింహారావు, రమేష్, ప్రభు తదితరులు పాల్గొన్నారు .మాల కొండరాయపాలెం రైతులు మేకనబోయిన శ్రీనివాసులు, వి విశ్వనాథం, రామకష్ణ, సురేష్, లక్ష్మయ్య ,వెంకటేశ్వర్లు, ఎం వెంకటేశ్వర్లు ఉన్నారు.



వేలం కేంద్రంలో ఆందోళన చేస్తున్న పొగాకు రైతులు




మాలకొండలో పర్యటిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

ఎంఎల్ఎ 'ఇంటూరి' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి వలేటివారిపాలెం :మండలంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో శనివారం మధ్యాహ్నం స్వామివారిని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంఎల్ఎ ఆలయ పరిసరాల్లోని తాగునీటి ప్లాంట్, క్యూలైన్ షెడ్లు, విశ్రాంతి మండపాలు, , పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి అధి కారులకు పలు సూచనలు చేశారు.. అన్నదాన సత్రాన్ని సందర్శించారు. భక్తులకు అందించే ప్రసాదాల నాణ్యత లోపాలు లేకుండా స్వచ్ఛమైన ఆహార పదార్థాలు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఆలయ ఈవో చంద్రశేఖర్ ,వలేటి వారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం ఉన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -నెల్లూరు :నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో కాలేజీలో పర్యటించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు విక్రమ్, నరసింహ మాట్లాడుతూ కాలేజీ, హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు ఎదుర్కొంటాఉన్నారన్నారు. విద్యార్థులకు మెస్ బిల్లులు భారం అవుతున్నాయన్నారు. కాలేజీకి ప్రహరీ గోడ లేకపోవడం రాత్రి పూట ఆకతాయిలు ప్రవేశించి మద్యం సేవిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.లేదంటే ఆందోళన చేస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ సభ్యులు యశ్వంత్ డివైఎఫ్ఐ నాయకులు శేఖర్ రాజేష్ సురేంద్ర సునీల్ మహేష్ ఉన్నారు.



ఉపాధ్యాయులకు అవగాహన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : వి ఆర్ మున్సిపల్ పాఠశాల వ్యవస్థీకత విధానంపై ఉపాధ్యాయులు, ప్రైమరీ, సెకండరీ తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సును నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ నిర్వహించారు. నిర్వహణ , విద్యా ప్రమాణాలు , శారీరక, మానసిక ఆరోగ్యానికై అందించే శిక్షణ, క్రీడా సమయం, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ తదితర అంశాలపై అవగాహన కల్పించామని కమిషనర్ తెలిపారు. ఖాళీగా ఉన్న తరగతి గదులను రీ మోడలింగ్ చేసి వినియోగంలోకి తీసుకుని వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చామన్నారు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రభుత్వ పాఠశాలలో నూత విద్యార్థులు 281మంది విద్యార్థులు చేరడం శుభ పరిణామని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు ప్రశంసించారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పై ఎంపిడిఒ అప్పాజీతో కలిసి ఎంపిడిఒ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం మండలంలో 9 పాఠశాలలో 1వ తరగతి ఎన్రోల్మెంట్ జరగాల్సి ఉందని, ఇప్పటివరకు 6వ తరగతిలో కొత్తగా ప్రభుత్వ పాఠశాలలో 281 మంది విద్యార్థులు చేరడం శుభ పరిణామమన్నారు. సులభతరంగా బోధన అందిస్తూ మంచి ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయులను కోరినట్లు తెలిపారు.

మిట్ట ఓబయ్యకు సన్మానం



ప్రజాశక్తి-ఉదయగిరి : 30న పదవీ విరమణ చేయుచున్న మిట్ట చిన్న ఓబయ్యకు కళాశాల ఇన్చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ గోపికష్ణ ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువా జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జి అసోసియేట్ డీన్ గోపీకృష్ణ మాట్లాడుతూ సన్మాన గ్రహీత డాక్టర్ మిట్ట చిన్న ఓబయ్య మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల ఉదయగిరిలో కళాశాల సందర్శన కోసం వచ్చిన ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నెల్లూరు వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త విశ్వవిద్యాలయ విభాగాధిపతి వ్యవసాయ విస్తరణ విభాగము లో విధులు నిర్వహించిన డాక్టర్ మిట్ట చిన్న ఓబయ్య ఈ ప్రాంతానికి చెందినవారని గుర్తు చేశారు. అనంతరం డాక్టర్ చిన్న ఓబయ్య మాట్లాడుతూ తాను వెంకట్రావుపల్లి ఈ ప్రాంతానికి చెందిన వాడినని ఇదే ప్రాంతంలో పదవీ విరమణ చేయటం తనకు చాలా గర్వంగా ఉందని అంతేకాకుండా ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 36 సంవత్సరాలు పనిచేయడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జి.రమేష్, డాక్టర్ కిషన్ తేజ్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ క్రాంతి, డాక్టర్ సూర్య, కమల ప్రియ, చంద్ర బాబు, ధనుంజయ, చారి బోధనేతర సిబ్బంది, జయరావ్ సర్ఫరాజ్ పాల్గొన్నారు.

డిజిటల్ మార్కెటింగ్ శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి -ఉదయగిరి : ఎస్‌సి కార్పొరేషన్, ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ద్వారా ప్రధానమంత్రి అనుశ్చిత్ జాతి అభ్యుదయ యోజన పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన యువతకు ఉచిత డిజిటల్ మార్కెటింగ్ అసిస్టెంట్ కోర్సు శిక్షణ కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు స్పోక్స్ పర్సన్ లక్కినేని ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్త్ ఇంటర్ చదివిన ఎస్‌సి అభ్యర్థులు ఉదయగిరిలోని కరెంట్ ఆఫీస్ సమీపంలోని తమ న్యాక్ కార్యాలయంలో దరఖాస్తులు అందచేయాలని కోరారు. శిక్షణ 56 రోజులు ఉంటుందని ఉచిత మధ్యాహ్న భోజనం ఉచిత స్టేషనరీ శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం జారీ చేసే సర్టిఫికెట్లు అందజేయబడతాయన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 9177327797 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-కావలి : కావలి పాతూరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 75మంది ఎన్‌సిసి కేడేట్స్‌కు ఉచిత రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి పాల్గొని, ఎన్‌సిసి కేడెట్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త గ్రూపులపై అవగాహన కలిగి, భవిష్యత్తులో రక్తదానంపై అవగాహన కల్పించుకొని రక్తదాతలుగా మారాలని, దేశానికి సేవ చేసే దృక్పథం కలిగి ఉండాలన్నారు. ఎన్‌సిసి అధికారి మస్తాన్‌వలీ, టెక్నీషియన్స్ పద్మావతి, శేషమ్మ, ఎన్‌సిసి సహాయకులు వెంకటేశ్వర్లు, ఎన్‌సిసి కేడేట్స్ పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి : కావలి గ్రామ దేవత కలుగోల శాంభవి అమ్మవారిని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం దర్శించుకున్నారు. శ్రీ భ్రమరాంబికా సేవా సమితి, కావలి సేవా బృందం వారి ఆహ్వానం మేరకు శ్రీ కలుగోళ శాంభవి అమ్మవారికి సారె సమర్పించే కార్యక్రమంలో ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. స్థానిక లతా థియేటర్ వద్ద ఉన్న గంగమ్మ తల్లి ఆలయం వద్ద నుంచి ఎంఎల్ఎ అమ్మవారి ప్రతిమ తీసుకుని మహిళలు తోటి కలుగోళ శాంభవి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎంఎల్ఎకు ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వాసవి వనిత లెజండ్స్ సభ్యులు, తదితరులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని గువ్వాడి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో ఎంపిడిఒ శ్రీనివాసులు రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహార వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకుని హాజరు పట్టి స్టాక్ వివరాలు పరిశీలించారు. అంగన్‌వాడీ పరిధిలో గర్భిణులు, బాలింతలకు గుడ్లు, పాలు అందించడంలో జాప్యం జరగకూడదని తెలియజేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ పాల్గొన్నారు.

వృద్ధులకు ఇంటి వద్దే రేషన్

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని 65 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించనున్నట్లు ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా అందరూ రేషన్ షాపు డీలర్లు సీనియర్ సిటిజన్లకు వారి ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని కోరారు. రేవూరు గ్రామ పంచాయతీలో జరుగుతున్న పంపిణీ విధానాన్ని ఎంపిడిఒ, డిప్యూటీ ఎంపిడిఒ పరిశీలించారు. మండలంలో 1911 మంది సీనియర్ సిటిజన్లకు మండలంలోని 37మంది రేషన్ షాపు డీలర్లు ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు.

పోలీసుల భద్రత కట్టుదిట్టం..

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పొంగూరు మాలేపేటలో వెలసియున్న అభ్యమారు పేరంటాలు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆత్మకూరు సిఐ గంగాధర్ రావు భద్రతను కట్టుదిట్టం చేశారు. బ్రహ్మోత్సవాలు చివర రోజు కావడంతో అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో రానుండడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీస్ చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పకడ్బంది ఏర్పాట్లు చేశామని ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవాలన్నారు.

విద్యుత్ సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో ఉన్న విద్యుత్ సమస్యలను వేగవంతంగా పరిష్కారం చేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి జనార్ధన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశ్వనాధరావు పేట పంచాయతీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న 11 కెవి మెయిన్ లైన్ సమస్య ఉండటంతో కొత్త లైన్లను ఏర్పాటు చేశామని, బోగోలు పంచాయితీ బేతనిపేట గ్రామంలో విద్యుత్ సమస్య ఉండడంతో విద్యుత్ ట్రాన్స్ఫారంను శనివారం అమర్చారని తెలిపారు. కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి సహకారంతో టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు మండలంలోని పలు విద్యుత్ సమస్యలను తెలపడంతో విద్యుత్ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి వేగవంతంగా విద్యుత్ సమస్యలను పూర్తి చేస్తున్నామని తెలిపారు.

9న కార్మిక సంఘాల సమ్మె

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని నోటీసులు అందజేత



కావలిలో..



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-కావలి

కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా శనివారం సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కావలి ప్రాజెక్టు సిడిపిఒ సౌజన్యకు సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం సిఐటియు నాయకులు ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. తక్కువ వేతనాలు ఇచ్చి, యాప్‌ల ద్వారా పని భారాన్ని పెంచుతున్నారన్నారు. పని భారాన్ని తగ్గించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని, అంగన్‌వాలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూలై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కార్మికుల ఐక్య పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు సుభాషిణి, కళావతి, జయంతి, జ్యోతి, ప్రభా వతి, వజ్రమ్మ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : జూలై 9న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు రజియా సిడిపిఒ ఎస్.సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక సిడిపిఒ కార్యాలయంలో సిడిపిఒ సునీతకు యూనియన్ నాయకులు కార్యకర్తలతో సిఐటియు నాయకులు కోడే రమణయ్య, రజియా వినతి పత్రం అందజేసి వారు మాట్లాడుతూ మే 20 తేదీన సమ్మె జూలై 9వ తేదీకి వాయిదా పడిందని ఈ సందర్భంగా సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సిడిపిఒకు వినతి పత్రం అందజేశామన్నారు. తమ కోర్కెలు యథాతథంగా ఉన్నాయని, కార్మిక కోడ్‌లను రద్దు, అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ఈ అఖిల భారత కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ల పిలుపు మేరకు జూలై 9వ తేదీన జరగబోయే సమ్మెలో రాష్ట్రంలోని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేస్తారన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికవర్గంపై బానిసత్వాన్ని రుద్ద పరచుటకు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్‌లుగా తెచ్చిందని వెంటనే ఆ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఐసిడిసిఎస్ బడ్జెట్‌ను పెంచాలన్నారు. కార్మిక కోడ్‌ను రద్దు చేసి రైల్వే, విద్యుత్, స్టీల్, బ్యాంకు, ఇన్సూరెన్స్ తదితర ప్రభుత్వ రంగాల్లో ప్రయివేటీకరణ విధానాలు ఆపాలన్నారు. ముఖ్యంగా బాలసంజీవని యాప్‌లో మార్పులు చేయాలన్నారు.

విద్యార్థులకు అభినందనలు



మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి-దగదర్తి

దగదర్తి మండల కేంద్రంలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో జన విజ్ఞాన వేదిక, యుటిఎఫ్ మండల శాఖల ఆధ్వర్యంలో 2025 మార్చి 10వ తరగతి పరీక్షల్లో మండలంలోని ప్రతి ఉన్నత పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఎస్.శంకరయ్య, జన విజ్ఞాన వేదిక దగదర్తి మండల నాయకులు ఎస్.కె. కరిముల్లా, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు విజయ్ కుమార్, మాదాల రాము పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండల యుటిఎఫ్ నాయకులు వి.గోపి అధ్యక్షతన చేపట్టారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఎన్.శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి అరంగాల్లో అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం నేటి ప్రజలందరీ బాధ్యత అని వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దగదర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ అలేఖ్య పాల్గొన్నారు. జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్ర నిర్వాహకులు గోపసాని రమేష్, వంటేరు సుధాకర్, మందా మహేష్, చల్ల మాల్యాద్రి, పెరికల మాల్యాద్రి పాల్గొన్నారు.

వినియోగదారులు సహకరించాలి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

విద్యుత్ శాఖ అభివృద్ధికి వినియోగదారులు సహకరించాలని ఆత్మకూరు విద్యుత్ శాఖ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.భానునాయక్ పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని డివిజనల్ విద్యుత్ శాఖ కార్యాలయంలో జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ శనివారం జాతీయ భద్రత నియమాలను వివరించే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ భానునాయక్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ ఉపయోగానికి నిరంతరం తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఏమైనా అంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని విద్యుత్ తీగలలో ఏమైనా మరమ్మ తులు ఉంటే వెంటనే సరి చేసుకోవాలని, ఇటు వంటివి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎడిఇ చిన్నస్వామినాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను మెచ్చి, ఆ కష్టాన్ని చూసి పదవులు ఇచ్చానని, ప్రతి కార్యకర్త పదవులున్నా.. లేకున్నా.. పార్టీ కోసం శ్రమించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కావలి గడ్డపై టిడిపి జెండాను ఎగరవేద్దామని ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి టిడిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశం, కమిటీల ఎంపిక ఎంఎల్ఎ ఆధ్వర్యంలో పార్టీ అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ, మండల అధ్యక్షులను, కార్యదర్శులను నియమించారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు అందజేసి పార్టీ బలోపేతానికి సమన్వయంతో పని చేస్తారని పదవులు ఇవ్వడం జరిగిందని ఎంఎల్ఎ తెలిపారు. పదవులు ఉన్నా లేకున్నా కూడా అందరికీ సముచిత స్థానాన్ని కల్పిస్తానన్నారు. మనందరం కలిసి మన పార్టీ బలోపేతానికి కృషి చేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించేందుకు నేటి నుంచే కష్టపడి పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల వయస్సులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల కోసం ఎంతో శ్రమను దానం చేస్తున్నారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి కోసం మన జీవితంలో మనం కూడా కొంత సమయం, శ్రమను దానం చేయలేమా అని అన్నారు. ఎన్నికల్లో మీరు చేసిన శ్రమ వల్లే ఎవరికి రాని మెజారిటీ తనకు వచ్చిందన్నారు. ఇంతటి మెజార్టీతో తనను గెలిపించిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉన్నానన్నారు. ఎంఎల్ఎగా గెలిచిన దగ్గర నుండి కావలిలోనే ఉంటూ ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో పనిచేస్తూ తన వంతు కృషి చేస్తున్నానన్నారు. తనపై ఎన్ని విమర్శలు చేసినా కావలి ప్రజల కోసం, కావలి అభి వృద్ధి కోసం ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నానన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త గుర్తున్నారని, ప్రతి ఒక్కరినీ కూడా కాపు కాసుకుంటానని ఎంఎల్ఎ తెలిపారు. నూతన మండల కమిటీలను ఈ సందర్భంగా అబ్జర్వర్లను ప్రకటించారు. కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, కావలి రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, అల్లూరు మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, అల్లూరు మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజేంద్ర, అల్లూరు పట్టణ అధ్యక్షులు రామిశెట్టి కృష్ణచైతన్య, అల్లూరు పట్టణ ప్రధాన కార్యదర్శి అరగల రమణయ్య, బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, దగదర్తి మండల ప్రధాన కార్యదర్శి వింజం కొండపనాయుడు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని ఎంఎల్ఎ సత్కరించారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీల కులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, చక్కా మదన్ కుమార్, పొన్నెబోయిన చెంచు కిషోర్, భారీఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి



ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రిపాడు సెక్టార్‌లోని అంగన్‌వాడీల సమావేశం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు సెక్టార్ నూతన సూపర్వైజర్ నారాయణమ్మ పాల్గొని మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ సెంటర్ సమయానికి తెరవాలని ప్రతి వర్కర్లు, హెల్పర్లు సమయపాలన పాటించాలన్నారు. వర్కర్లు హెల్పర్లు తప్పనిసరిగా యూనిఫారం ధరించాల న్నారు. రికార్డులు సరిగా నిర్వహించాలని, గ్రోత్‌లు సక్రమంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. డ్రాపౌట్స్ లేకుండా చర్యలు తీసుకువాలన్నారు. బాలింతల వివరాలు రికార్డులలో ఎంటర్ చేయాలన్నారు. ఆన్లైన్, ఆఫ్ లైన్‌లో వివరాలు సమానంగా ఉండాలన్నారు. మర్రిపాడు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ స్పెషల్‌డ్రైవ్

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు జిల్లాను బాలకార్మిక రహిత జిల్లాగా చేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సూచనలతో సి.ఎ.సి.ఎల్. (క్యాంపెయినింగ్ ఎగైనెస్ట్ చైల్డ్ లేబర్) జిల్లా కన్వీనర్ అబ్దుల్ అలీం ఆధ్వర్యంలో శనివారం డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ కమిటీ కావలి, జలదంకిలోని పలు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా వారు దుకాణాల యజమానులతో మాట్లాడుతూ చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని, ఎక్కడైనా పిల్లలు పని చేస్తున్నట్లు కనిపిస్తే ఆ షాపు యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కేసు నమోదు అయితే చట్టపరమైన సమస్యలను ఎందుకోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులైన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు పి.అనిల్ కుమార్, ఐ.వెంకటేశ్వర్లు, ఎ.ఎస్.ఐ.డి.సతీష్, సి.జె.డబ్ల్యూ.ఎస్. ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.శుభకిరణ్, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్.ఖాదర్ బీ పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా 'మాలేపాటి'



ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు బోగోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మాలేపాటి నాగేశ్వరరావును శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బోగోలు టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు, బిజెపి నాయకులు, జనసేన కూటమి నాయకులు మాలేపాటి నాగేశ్వరరావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకం తోటి బోగోలు మండల అధ్యక్ష పదవిని ఇచ్చినందుకు శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శిగా ఎన్నికైన లేళ్లపల్లి సుధీర్‌బాబు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, తనకు ఈ పదవినిచ్చిన శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, నూకసాని శ్రీనివాసులు, అధ్యక్షులు శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు తదితరులున్నారు.

నూతన కమిటీ ఎన్నిక



ప్రజాశక్తి-ముత్తుకూరు : పంటపాలెం సెక్టార్లో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. డి సుజనా (కార్యదర్శి), కోటమ్మ (అధ్యక్షులు), సభ్యులుగా నాగమణి, జ్ఞాన ప్రసూన, ఎన్ ప్రమీల, నాగలక్ష్మి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య పాల్గొన్నారు.

CERTIFICATE LOST

I, **SHAIK KHAYYUM,** S/o. **SHAIK RABBANI,** Residing at D.No.21-208, Badesa Street, Janda Street, Nellore-524001,SPSR Nellore Dt, AP. I have lost my Original Secondary School Certificate (Roll No. 1617100988), While I travelling from my house to Dycus road center, Big Bazar, Nellore on 18/06/2025. If anyone found please inform at the above address.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

AS No : 34/2024

ముక్కు వెంకటేశ్వర్లురెడ్డి అండ్ అదర్స్ ..అప్పిలెంట్
వర్సెస్
ముక్కు రంగారెడ్డి అండ్ అనదర్ ...రెస్పాండెంట్స్

To

R2) బొబ్బ శ్యామలమ్మ
W/o గురుస్వామిరెడ్డి, Opp: సాయిబాబా గుడి,
భక్తవత్సలంనగర్, నెల్లూరు టౌన్,
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పైనెంబర్ గల దావాలో (అప్పీలెంట్)ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినప్పటికీ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పైకోర్టు వారు పత్రికా ప్రకటన కు ఆర్డర్ వేసిఉన్నారు కావున వాయిదాతేది 03-07-2025న ఉదయం10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 03-07-2025

ఇట్లు
కోలా శివప్రసాద్
అడ్వకేట్, ఒంగోలు

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 66 / 2023

Kathi Bhaskar - Claimant
Versus
1. Sk.Khadar Masthan
and 3 others - Respondents

Notice

To,
R4. Manisha Golla,
W/o Late **Golla Ramesh,** R/o. D.No.26-14-9891, Ground Floor, Sanjeev Homes Apartments, Ramakrishna Nagar, Nellore. (impleaded the 4th respondent as per orders In I.A. No.466/2025 in M.V.O.P. No. 66/2023 Dated 29-04-2025).

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే04-07-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.ఉమామహేశ్వర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
I.A.No. 479 / 2025
M.V.O.P.No. 65 / 2023

Chatla Audiseshu - Petitioner/ Claimant
Versus
1. Sk.Khadar Masthan
and 3 others - Respondents / Respondents

Notice

To,
R4. Manisha Golla,
W/o Late **Golla Ramesh,** R/o. D.No.26-14-9891, Ground Floor, Sanjeev Homes Apartments, Ramakrishna Nagar, Nellore.

పై నెంబరున పిటిషనర్ / క్లయిమెంట్ పై ఓ.పి.నెం.65/2023 లో 2వ రెస్పాండెంట్ అయిన గొల్ల రమేష్ చనిపోయినందున ఆయన వారసులు గా మిమ్మల్ని ప్రపోస్డుపార్టీ (4వ రెస్పాండెంట్)గా చేర్చమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే04-07-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.ఉమామహేశ్వర్, బి.కాం., బి.ఎల్.,
పిటిషనర్ / క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal District Judge : Nellore
O.S.No. 219 / 2018

Dubagunta Gowri Sankar - Plaintiff
Vs
1. Pallikarna Tirumala Rangarajan (Died)
and 2 others - Defendants

Notice

To,
D2. Pallikarna Jayasree,
W/o Late **P.Tirumala Rangarajan,**
D3. Pallikarna Srividya, W/o **Aswin,**
Defendants 2 and 3 are resident of Flat No. 302, Pavani Part Apartment, Near Celebrations, Tiffin's, Magunta layout, Nellore. (defendants 2 and 3 are added as legal heirs of the deceased 1st defendant as per the order in I.A.No.614/2023, dt.14.12.2023).

పై నెంబరున వాది తన రావలసిన బాకీని రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే09-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

మలిరెడ్డి శ్రీనివాసులు, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, గూడూరు.
I.A.No. 522 / 2024
O.S.No. 27 / 2018

Between:
ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, పొదలకూరు బ్రాంచి,
(Rep. by its Branch Manager) - వాది
And
1. తాళ్ళ కృష్ణా రెడ్డి
2. వాకాటి వెంకురెడ్డి - ప్రతివాదులు

1వ ప్రతి వాదికి నోటీసు

తాళ్ళ కృష్ణా రెడ్డి, తండ్రి తిమ్మారెడ్డి,
మర్రిపల్లి గ్రామం, పొదలకూరు మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై కోర్టులో వాది మీ మీద బాకీ నిమిత్తము దావా వేయగా, దీనిలో 1వ ప్రతివాదికి నోటీసు నిమిత్తం **14-07-2025** (సోమవారం) తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు గానీ మీ తరపు లాయరు గానీ పై కోర్టులో **ఉదయం 10.30 గంIIలకు** పై తేదీన హాజరు కావలయును. లేనియెడల మీ మీద పరోక్ష తీర్మానము జరుపబడును.

పొదలకూరు
21-06-2025

ఇట్లు
కె.నరేష్, ఎం.ఎ., ఎల్.ఎల్.బి.,
వాదితరపు న్యాయవాది, సెల్: 9440110647

సార్వత్రిక సమ్మెకు సిద్ధం

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు

జులై 9వ తేదీన నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసేందుకు కార్మిక సంఘాలు సిద్ధమవుతున్నాయి. ఈ సమ్మెను విజయవంతం చేయాలంటూ కార్మిక సంఘాలు నగరంలో ర్యాలీలు, ప్రదర్శనలు, సదస్సులు సమావేశాలు నిర్వహిస్తున్నాయి. అందులో భాగంగా సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో వేదయపాలెం ప్రాంతంలో ఆటో కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు సమావేశాలు నిర్వహించుకుని దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావాన్ని తెలియజేయడమే కాకుండా తాము సైతం సమ్మెలో పాల్గొంటున్నట్లు జిల్లా అధికారులకు సమ్మె నోటీసు అందజేశారు. అందులో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. రొట్టెల పండగ జరగనున్న నేపథ్యంలో ఒక బోర్డ్ కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించడంతోపాటు ఫెస్టివల్ కమిటీని ప్రకటించారు. ఈ పండుగకు దేశ విదేశాల నుంచి యాత్రికులు రాను అనే నేపథ్యంలో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగం సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో యోగా కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం అట్టహాసంగా నిర్వహించింది. ఈ యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లాలోని మంత్రులు, ఎంఎల్ఎలు, ప్రజాప్రతినిధులందరూ పాల్గొన్నారు. ఇందుకూరుపేట మండలంలో గిరిజన బాలికపై జరిగిన దారుణానికి స్పందించిన కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి బాలికకు చికిత్స అందించారు. బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను అరెస్టు చేయించి శిక్షించారు. ఈ ఘటనకు స్పందనగా మహిళ కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ జిల్లాలో పర్యటించి మహిళలు, బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలరెడ్డి జిల్లాలో పర్యటించారు. ఈ మేరకు ఆమె కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుర్పించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో ఘోర విఫలమైందని దుయ్యబట్టారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

IA No : 576/2024
ఇన్
AS No : 34/2024

ముక్కు వెంకటేశ్వర్లురెడ్డి అండ్ అదర్స్ ..అప్పిలెంట్
వర్సెస్
ముక్కు రంగారెడ్డి అండ్ అనదర్ ...రెస్పాండెంట్స్

To

R2) బొబ్బ శ్యామలమ్మ,
W/o గురుస్వామి రెడ్డి,
Opp: సాయిబాబాగుడి, భక్తవత్సలంనగర్,
నెల్లూరుటౌన్, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబర్ గల దావాలో (అప్పీలెంట్)ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినప్పటికీ తీసుకోకుండా కాల యాపన చేయుచున్నందున పైకోర్టు వారు పత్రికా ప్రకటనకు ఆర్డర్ వేసిఉన్నారు కావున వాయిదాతేది 03-07-2025న ఉదయం10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 03-07-2025

ఇట్లు
కోలా శివప్రసాద్
అడ్వకేట్, ఒంగోలు

In the Court of the Principal District Judge. Nellore
T.O.P.No. 654 / 2024

1. Vasamreddy Chandra Sekhar Reddy
and 4 others - Petitioners
Vs
1. Parlapalli Venkata Mohan Rami Reddy
and 3 others - Respondents

Notice to Respondent R1, R2, R3

R1. Parlapalli Venkata Mohan Rami Reddy, S/o Late **Venku Reddy,** Working in Nippo Factory, Residing at Tada Kandriga Village, Tada Mandal, Tirupathi District.
R2. Allu Venkata Ramanamma, W/o **Bhaskar Reddy,** Residing at Sairam Street, Opp. Adithya Degree College, Adithya Nagar, Childrens Park Area, Nellore City, SPSR Nellore District.
R3. Veguru Rajendra Prasad Reddy, S/o **Masthan Reddy,** Residing at Srinagar, Sulluru Village, Sullurpet V & M, Tirupathi District.

పై నెంబరు కేసులో పిటిషనర్లు మీ మీద పై వారి కోర్టులో ట్రాన్స్‌ఫర్ ఓ.పి.నెం.654/2024 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే 7-7-2025ది** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేళ్ళ ఉపేంద్ర రావు, బి.కాం., బి.ఎల్.,
పిటిషనర్లు తరపు న్యాయవాది, నెల్లూరు.

In the Court of the Principal District Judge. Nellore
I.A.No. 990 / 2023
I.A.No. 991 / 2023
A.S.No. 4 / 2019
O.S.No. 149 / 2010

1. Vanipenta Venkata Rajyalakshmi
2. Manimala Rama Krishna
- Petitioners / Appellants
Vs
1. M/s. Sriram Raj Real Estate, Pogathota, Rep.by its Managing Partner, **Bogala Gangadhar Reddy, Pasumarthi Venkata Seshaiah**
and 3 others - Respondents / Defendants

Notice to Respondent R1, R2, R3, R4

R1. M/s. Sriram Raj Real Estate, Pogathota, Rep.by its Managing Partner, **Bogala Gangadhar Reddy, Pasumarthi Venkata Seshaiah,** Nellore, SPSR Nellore Dt.
R2. Bogala Gangadhar Reddy, S/o **Rosireddy,** R/o D.No. 16/1016, Pogathota, Nellore, SPSR Nellore Dt.
R3. Pasumarthi Venkata Seshaiah, S/o **Subrahmanyam,** R/o D.No. 16/1016, Pogathota, Nellore, SPSR Nellore Dt.
R4. Pulimi Srinivasulu Reddy, S/o **Kotireddy,** R/o Panathulavari Street, Nellore City, SPSR Nellore Dt.

పై నెంబరు కేసులో పిటిషనర్లు మీ మీద పై వారి కోర్టులో I.A.No. 990 / 2023, I.A.No. 991 / 2023 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్స్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే 9-7-2025ది** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎం.ఉపేంద్ర, బి.ఎ.ఎల్., బి.ఎల్.,
పిటిషనరులు / అప్పిలెంట్స్ తరపు న్యాయవాది, నెల్లూరు.

In the Court of the 1st Addl. Junior Civil Judge : Nellore
I.A.No. 598 / 2024
O.S.No. 584 / 2021

UCO Bank, Represented by its Branch Manager, Brindavanam, Nellore City, SPSR Nellore District.
- Petitioner / Plaintiff
Vs
Sk. Rajiya Begum
- Respondent / Defendant

Notice

To,
Sk. Rajiya Begum, W/o **Masthan,** residing at Flat No.3919, Block No.E, Y.S.R. Nagar, Kothur, Nellore Bit-I, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనర్ / వాది ఓ.ఎస్.నెం. 584/2021 అను దావాను కోర్టు వారు తే16-02-2024దిన డిస్మిస్ చేసినందున సదరు దావాను రెస్టోర్ చేయమని కోరుతూ ఆర్డర్ 9 రూల్ 9 ఆఫ్ సి.పి.సి ప్రకారం పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే16-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు జులై30 వరకు గడువు

ప్రజాశక్తి-కోవూరు

విద్యుత్ వినియోగదారుల కోసం ఎపిఎస్పిడిసిఎల్ ప్రవేశపెట్టిన స్వచ్ఛంద అదనపు లోడ్ క్రమబద్ధీకరణ పథకానికి గడువు ఈ నెల 30 వ తేదీతో ముగియ నుంది. ఈ రోజు కోవూరు డివిజన్ కార్యాల యంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. రమేష్ చౌదరి ఈ వివరాలు వెల్లడించారు.వినియోగదారులు ఈ పథకం ద్వారా 50 శాతం డెవలప్‌మెంట్ చార్జీల రాయితీతో తమ అదనపు లోడును నిబంధనల మేరకు క్రమబద్ధీకరిం చుకోవచ్చని తెలిపారు. ఇలాంటి అవకాశాలు తరచూ లభించవని, ఇప్పుడే స్వచ్ఛందంగా లోడ్‌ను ప్రకటించుకొని జరిమానాలు, కనెక్షన్ కోతల నుండి తప్పించుకోవచ్చని అన్నారు. 50శాతం డెవలప్‌మెంట్ ఛార్జీల రాయితీ గృహ వినియోగదారులకు మాత్రమే వర్తింపు అధికారికంగా లోడ్ నమోదుతో జరిమానాల నుండి మినహాయింపుఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు సమావేశంలో పాల్గొని వినియోగదారుల అవగాహన పెంచేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. అదనంగా, పీఎం సూర్యఘర్ పథకం ద్వారా సౌర శక్తి వినియోగం ద్వారా విద్యుత్ ఖర్చు తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని ఉపయోగించుకోవాలని సూచించారు. వినియోగదారులు మరిన్ని వివరాల కోసం తమకు సమీపంలోని ఎపిఎస్పి డిసిఎల్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.



వృద్ధులకు ఇంటి దగ్గరే రేషన్ పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని అన్ని రేషన్ షాపులకు సంబంధించి 65 సంవత్సరాల పైబడి ఉన్న వారి ఇంటి దగ్గరే రేషన్ పంపిణీ చేయాలని తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన కోవూరులోని పలు రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి 30 లోగా 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు సంబంధించిన రేషన్ పంపిణీ పూర్తి కావాలన్నారు. ఈ విషయంలో డీలర్లు నిర్లక్ష్యం చూపకుండా వారి ఇంటి వద్దకే వెళ్లి వాటిని సకాలంలో పంపిణీ చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటి దగ్గరే రేషన్ పంపిణీ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ నెల 26నుంచి 30వ తేదీలోగా వృద్ధులందరికీ ఇంటి దగ్గరే రేషన్ పంపిణీ చేసేలా చొరవ తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగుల పర్యవేక్షణలో 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ అందజేస్తున్నామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పద్ధతి కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, డీలర్లు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను మరింత బలోపేతం చేసేలా సమిష్టి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎంపీడీఓ శ్రీ హరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఇఒలు, సిఆర్ఎంటిలు సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు కలిగిన పిల్లలు బడిలో ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆశయమన్నారు. ఆదిశగా గ్రామాల్లో తల్లిదండ్రులకు అవగాహన



మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి

కల్పించి విద్యాశాఖలో ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యాకానుక, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశకాలపై తల్లిదండ్రులలో అవగాహన కల్పించి విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించేలా సీఆర్ఎంటీలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముంద ంజలో ఉండాలన్నదే ప్రభుత్వ ఆశ 'యమన్నారు. ఆ దిశగా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఇఒ రహీమ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకున్న విద్యార్థులు 1వ తరగతిలో ప్రాథమిక పాఠశాలలో చేర్పించేలా చూడాల న్నారు. ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశించిన కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని 2 వవార్డులో పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో శనివారం ఆమె పాల్గొని ప్రతి ఇంటికీ తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2 వ వార్డులోని ప్రజలు పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చూడాలని అధికారులను ఆదేశించారు. గడచిన 5 సంవత్సరాలలో పట్టణం ఎటువంటి అభివృద్ధి పనులకు



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణంలో 3 కోట్ల రూపాయలతో మంచినీరు,డ్రెయిన్లు, రోడ్లు లాంటి అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మలి దేవి కాలువ పూడికతీత పనులను ప్రారంభిస్తామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. దశల వారీగా బుచ్చిరెడ్డిపాలెం పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని పట్టణ ప్రజలకు భరోసా ఇచ్చారు. అనంతరం 11 మంది మెప్మా సిబ్బంది పీఆర్పీలకు ట్యాబ్‌లు అందజేశారు. నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ బూత్ లెవెల్, వార్డు కమిటీ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్ య రటపల్లి శివ కుమార్ రెడ్డి, పట్టణ, రూరల్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బెజవాడ జగదీష్, కౌన్సిలర్లు జూగుంట కళ్యాణ్, తాళ్ల వైష్ణవి, తాళ్ల నరసింహస్వామి, ఎం.వి శేషయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ అర్హులందరికీ అందాలి

ప్రజాశక్తి-కోవూరు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే అన్నదాత సుఖీభవ పథకం నిధులు అర్హత కలిగిన ప్రతి రైతుకూ అందాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత అన్నారు.కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం కోవూరు మండలానికి సంబంధించిన గ్రామ వ్యవసాయ సహాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ ఏ కారణం చేత రైతులకు



మాట్లాడుతున్న వ్యవసాయ సంచాలకులు

రాలేదో ఆ వివరాలను రైతుకు పూర్తిస్థాయిలో వివరించి వారిలో అవగాహన పెంచాల న్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో ఈ క్రాప్ బుకింగ్ను చేపట్టి అవి సకాలంలో పూర్తిచేసేలా రైతు సేవా కేంద్రంలో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. అదేవిధంగా రైతుల్లో సాగు ఖర్చులు తగ్గించి దిగు బడి పెంచుకునేలా వారిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి వీఏఏ వారికి కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపకుండా బాధ్యతగా విధులు నిర్వ హించాలన్నారు. ఈ సమీక్షలో మండల వ్యవసాయాధికారిణి టి. రజని, గ్రామ వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

జగన్ మోహన్ రెడ్డి పై విష ప్రచారం

ప్రజాశక్తి-కోవూరు

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో జరిగిన విషాద ఘటన మరోసారి రాష్ట్ర ప్రభుత్వ భద్రతా యంత్రాంగ వైఫల్యాన్ని బట్టబయలు చేసింది. జడ్ ప్లస్ భద్రత కలిగిన నాయకుడి వాహనం కింద సింగయ్య అనే అభిమాని పడి మృతి చెందిన ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగింది. ఈ ప్రమాదానికి మొదటి బాధ్యుడు రాష్ట్ర ప్రభుత్వమేనన్నది కోవూరు వైసిపి లేగల్ సెల్ నాయకులు శ్యామాచార్యులు ,చెంచు రెడ్డి,అనూప్ రెడ్డి లు సంయుక్తంగా అన్నారు .కోవూరులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

మాట్లాడారు. వైఎస్ జగన్ తన పర్యటన వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేశారు. ఆయన వాహనం రూట్ మ్యాప్, భద్రతా సూచనలు అన్నీ అప్పటికే అందాయి. తగిన భద్రతా ఏర్పాట్లు కానివ్వడమే కాకుండా, పోలీసుల నిర్లక్ష్య ధోరణి కారణంగా అభిమానులు మాత్రమే కాదు, గుర్తుతెలియని వ్యక్తులు సైతం జగన్ వాహనానికి అత్యంత సమీపానికి చేరగలగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు, మృతుడికి న్యాయం చేయడం కన్నా, రాజకీయం చేయడానికే ఆసక్తి చూపినట్టుగా వ్యవహరించారు. ప్రమాద సమయంలో వాహనంలో ఉన్న వైఎస్ జగన్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు పేర్ని నాని, విడదల రజినీ, జగన్ పీఏ నాగేశ్వరరెడ్డిలను నిందితులుగా చేర్చడమేం చెప్పాలి? ఈ చర్య వెనుక చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఉన్నదన్నది అనుమానమే కాదు, స్పష్టతగా మారుతోందన్నారు. జూలై 3న జరగబోయే నెల్లూరు ర్యాలీకి ప్రజలు హాజరు ఓ సమాధానం అవుతుందన్నారు. ఈ ర్యాలీని ఘనంగా నిర్వహిస్తామన్నారు .ఈ సమావేశంలో వైస్ ఎంపిపి శివుని నరసింహా రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, మధురెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని సిఐ టియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. మండలంలోని అంగన్వాడి పేడూరు సెక్టార్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఇందుకూరు పేట ప్రాజెక్టు కార్య దర్శి ఎస్. కె మస్తానమ్మ ఆధ్వర్యాన ముంగలదోరువు గ్రామంలో జరిగిన ఈ సమావేశానికి సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ మధుసూదనమ్మలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, అంగనవాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం కింద రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బైక్, స్కూటీ ఢీ-వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :బైక్ పై వస్తున్న వ్యక్తిని ఓ మహిళ స్కూటీతో బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ పై వస్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడడమే కాకు ండా ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం గా మారింది. గాయపడిన వ్యక్తి అన్న విజయ్ కుమార్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా వు న్నాయి. మండలంలోని కోడూరు పంచా యతీ మహాలక్ష్మిపురం గ్రామానికి చెందిన ఊటుకూరు నాగార్జున బైక్ పై వెంకన్నపాలెం గ్రామానికి వెళ్లి తిరిగి వ స్తున్నాడు. ఎలిమెంటరీ స్కూల్ సమీపంలో అదే గ్రామానికి చెందిన షేక్. సబీనా స్కూటీతో అత్యంత వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాగార్జున ను కుటుంబ సభ్యులు చికిత్స కోసం 108 వాహనంలో నెల్లూరులోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం నాగార్జున ఆరోగ్యం ఆందోళ నకరంగా ఉన్నట్లు అక్కడి వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పో లీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సబీ నా సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా స్కూటీ నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబు తున్నారు. ప్రమాద ఘటనపై విచారించి న్యాయం చే యాలని బాధితుని కుటుంబ సభ్యులు పోలీసులకు వి జ్ఞప్తి చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీ సులు తెలిపారు.

మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:జిల్లా ఆటో కార్మిక సంఘం 6వ జిల్లా మహాసభ లు జయప్రదం చేయాలని ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా పిలుపునిచ్చారు. మండలంలోని నరకూరు సెంటర్ సిఐటియు ఆ ఫీసులో శనివారం మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజా, నరుకూరు సెంటర్ ఆటో యూని యన్ అధ్యక్ష, కార్యదర్శులు నాశిన పరశురామయ్య, ఏ గోపి, ట్రెజరర్ శివలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం టౌన్ లో జూ లై 1 న ఆటో జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు.



ఎంపిడిఒకు వినతిపత్రం సమర్పిస్తున్న కార్యదర్శులు

కార్యదర్శులకు పనిభారం తగ్గించాలి

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని గ్రామ పంచాయతీలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులకు ప్రస్తుతం ప్రభుత్వం అదనపు భారం పెడుతుందని, దీని వలన తాము అనేక ఇ బ్బందులు పడాల్సి వస్తుందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శని వారం విధులను బాయికాట్ చేస్తూ ఎంపీడీఓ శ్రీహరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం పంచాయతీలో ఐవీ ఆర్ఎన్ కాల్స్ను ఏర్పాటు చేసిందని. ఏ శాఖకు లేని ఈ ఐవీఆర్ఎస్ కాల్స్ పంచాయతీ శాఖకు ఏర్పాటు చేయడం తాము మానసికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుండన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించాలని కోరుతున్నారు. అనంతరం ఎంపీడీ వో వినతిపత్రం అందజేశారు. ఈ